క్లుప్తంగా

విద్యుత్ కనెక్షన్ తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని కరకట్ట ప్రాంతంలో చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్‌ను నిలిపివేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌పై బుధవారం 'సాక్షి'లో 'ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్' అనే కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు.. సదరు ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చే విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారు. కాగా ప్రముఖ సెల్ కంపెనీ జియో సంస్థకు చెందిన సెల్‌టవర్ పనుల నిర్వహణ నిమిత్తం ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయగా.. ప్రమాదకరంగా ఉన్న విషయం పై ఇప్పటికే అధికారులు పలుమార్లు సంబంధిత సంస్థ సిబ్బందికి నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ వారు స్పందించకపోవడం, పత్రికలో విషయం ప్రచురితమవడంతో కనెక్షన్ తొలగించినట్లు భద్రాచలం విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

28న విలీన సభ

గుండాల: వివిధ కారణాలతో రెండుగా విడిపోయిన న్యూడెమోక్రసీ పార్టీలు 28వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే విలీన సభను జయప్రదం చేయాలని జిల్లా నాయకుడు ముక్తి సత్యం పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఈ విలీన సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చీలికల ద్వారా విప్లవోద్యమం ఎక్కువగా నష్టపోయినట్లు తెలిపారు. దీనిని గ్రహించి రెండు న్యూడెమోక్రసీ పార్టీలు విలీన సభ జరిపి ఐక్యం కాబోతున్నాయని తెలిపారు. భవిష్యత్‌లో విప్లవకారులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ విలీన సభకు విప్లవ అభిమానులు, ప్రగతిశీల శక్తులు, విద్యార్థి,మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బచ్చల సారన్న, పర్శక రవి, యాసారపు వెంకన్న, ఇసం కృష్ణన్న,ఈసం మంగన్న, పెండేకట్ల పెంటన్న, జర్పుల కిషన్, మానాల ఉపేందర్, బానోత్ లాలు , పాయం ఎల్లన్న, మల్యాల మల్లేష్, పూణెం నరసన్న, గొగ్గేల శ్రీను, కల్తి నరసింహారావు, ఎనగంటి రమేష్, అరేం జోగయ్య, ఆటికం శేఖర్, ఎనగంటి లాజర్, తాటి రమేష్, ఈసం సుధాకర్, మోకాళ్ళ పోతయ్య ఇర్ప రాజేష్ పాల్గొన్నారు.

ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ కమిటీ ఎన్నిక

మణుగూరురూరల్: ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ నాయకుల సమావేశం బుధవారం మండలంలోని తోగ్గూడెం సమ్మక్క–సారలమ్మ దేవాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశానికి ఏఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. అనంతరం డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఈసం సూర్యబాబు, ప్రధాన కార్యదర్శిగా తుర్రం రవికుమార్, ఉపాధ్యక్షుడిగా ఇర్పా నాగరాజు, సోలం వెంకటరమణ, కోశాధికారి, పడిగ అశోక్, కార్యదర్శులుగా సోలం రమేష్, పోలెబోయిన రాజు, కొమరం శ్రీను, ఇర్ప రామకృష్ణ, గొగ్గల బాలు, బోడిక నరేష్, వాగబోయిన శివ, తాటి సూర్యతేజలతో పాటు పలువురిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు వాగబోయిన చంద్రయ్య, జిల్లా కోశాధికారి సోలం రామారావు, జిల్లా కార్యదర్శి వాగబోయిన శ్రీను, హరిశంకర్, చందా రామకృష తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్..

మణుగూరురూరల్: భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్ పిలుపుమేరకు మణుగూరు మున్సిపాలిటీ పరిధి బెస్తగూడెం గ్రామంలో బుధవారం స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోగే చందర్‌రావు, నాయకులు పోతురాజు వెంకటరావు, గ్రామపెద్దలు పోతురాజు శ్రీనివాస్, మ్మయ్య, మంగమ్మ,మల్లికార్జున్, సాయిశ్రీ, నవ్యశ్రీ, సుప్రియ, గణదీప్, వరుణ్‌తేజ, మనోహర్, హన్విక్, సహస్ర పాల్గొన్నారు.

భవాని స్వాముల ఇరుముడి

అశ్వారావుపేటరూరల్: మండలంలోని నారంవారిగూడెం కాలనీ గ్రామంలోగల మేల్ మత్తూర్ ఆదిపరాశక్తి విజయ దుర్గమ్మ ఆలయంలో బుధవారం భవాని స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, గురుస్వామి గేదెల విష్ణుమూర్తి స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం సాగింది.

వెంకట్‌రాజుకు సన్మానం

భద్రాచలంఅర్బన్: ఇటీవల వరంగల్‌లో జరిగిన యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభల్లో భద్రాచలం పట్టణానికి చెందిన బుల్లి వెంకట్‌రాజును సదరు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. దీంతో బుధవారం భద్రాచలం పట్టణానికి చెందిన పలు రాజకీయ పార్టీ నాయకులు వెంకట్‌రాజును శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ పండుగ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 24వ తేదీ రాత్రి నుంచే చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్‌లను కట్ చేసి పంచారు. ఏసు క్రీస్తు పాటలతో సందడి చేశారు. ప్రార్థనల తర్వాత ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలకు క్రైస్తవులు అధిక సంఖ్యలో హాజరు కాగా.. ప్రార్థనా మందిరాలు పోటెత్తాయి. ప్రజాప్రతినిధులు, నాయకులు పలు చోట్ల క్రిస్మస్ ఆరాధనలకు హాజరయ్యారు.

– సాక్షి నెట్‌వర్క్



మణుగూరుటౌన్: ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు



బూర్గంపాడు: సారపాకలోని చర్చిలో క్రిస్మస్ వేడుకలు



మణుగూరుటౌన్: చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



దమ్మపేట: మహిళలకు చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే జారే, మార్కెట్ కమిటీ చైర్మన్, పాస్టర్లు



చర్ల: క్రిస్మస్ వేడుకల్లో క్రీస్తు జనన విధానాన్ని వివరిస్తున్న రెవ.ప్రవీణ్



దుమ్ముగూడెం: బేతేలు ప్రార్థన మందిరంలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్ సునీల్



అశ్వారావుపేటరూరల్: చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు



ములకలపల్లి: సుందరయ్యనగర్ చర్చిలో చీరలు అందజేస్తున్న ఆర్‌ఎంపీ నాగరాజు దంపతులు



కరకగూడెం: చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న పాస్టర్ పాల్



భద్రాచలంఅర్బన్: భద్రాచలం సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



అశ్వారావుపేటరూరల్: నారాయణపురం కాలనీ చర్చిలో చీరలు అందజేస్తున్న పరమేష్



గుండాల: ఆళ్లపల్లి ఆర్‌సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు



దమ్మపేట: విద్యుత్ దీపాల కాంతితో ప్రకాశిస్తున్న సెయింట్ మేరీస్ చర్చి

న్యాయమూర్తికి వినతిపత్రం అందజేత



ఏపీ హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న భద్రాచలం బార్ సభ్యులు

భద్రాచలంఅర్బన్: చింతూరులో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని బుధవారం రామయ్య దర్శనానికి వచ్చిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్‌కు భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. భద్రాచలం సరిహద్దున ఉన్న చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, ఎటపాక, మోతుగూడెం మండలాల పరిధిలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో నమోదు అయిన కేసులకు సంబంధించి.. వాదనలు వినిపించడానికి సంబంధిత న్యాయవాదులు రంపచోడవరం వరకు వెళ్లాల్సి వస్తోందని వివరించారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని వీలైతే చింతూరులో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని, అలా కుదరని పక్షంలో రంపచోడవరం కోర్టులో విధులు నిర్వహించే న్యాయమూర్తులు వారంలో రెండు రోజుల చింతూరులో క్యాంప్ నిర్వహించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన న్యాయమూర్తి హరినాథ్.. ఈ విషయం తన పరిధిలో ఉండదని, అయినప్పటికీ ఇదే విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తానని హామీ ఇచ్చినట్లుగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం తెలిపారు. న్యాయమూర్తికి వినతిపత్రం అందించిన వారిలో న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, చీమల నరసింహారావు, పాకల మోహన్ కృష్ణ, సున్నం రమేష్, సురేష్, రామకృష్ణ, అంజలి తదితరులు ఉన్నారు.

తడిసిన ధాన్యం..

మణుగూరుటౌన్: మండలంలో అల్పపీడన ప్రభావంతో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యంపై కురిసిన వర్షంతో ధాన్యం తడిసి ముద్దవగా, లబోదిబోమంటున్నారు. రాత్రికి రాత్రే కల్లాల్లో ఉన్న ధాన్యంపై పట్టాలు కప్పినా కురిసిన వర్షానికి ధాన్యం కొంత మేర తడవడంతో బుధవారం ఉదయం నుంచి వాతావరణం చల్లగా ఉండటంతో నష్టాలపాలవ్వాల్సిందేనంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మట్టి రోడ్డు కాదు.. బీటీ రోడ్డే!

కరకగూడెం: చిన్నపాటి చినుకులకే పలు గ్రామీణ రహదారులు బురదమయంగా మారి పాలకుల పాలనను తేటతెల్లం చేస్తున్నాయి. గడిచిన రెండు రోజులుగా కురుస్తున్న చిరుజల్లుకు మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి అనుకుని తహసీల్దార్ కార్యాలయ ఎదుట బీటీ రహదారి మట్టి రోడ్డును తలపిస్తోంది. బురదమయంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిత్తడిగా మారిన ఈ రహదారిపై నడవడానికి పాదచారులకు కూడా కష్టంగా మారింది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి రోడ్డుపై గల బురదను తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. కాగా నెల రోజుల క్రితం ఇదే రహదారిపై పలు చోట్ల గుంతలు ఉండడంతో కరకగూడెం తహసీల్దార్ నాగప్రసాద్ ట్రాక్టర్ల ద్వారా మట్టిని తోలి గుంతలపై చదును చేశారు. ఆ తరువాత కొన్ని రోజులు బాగానే ఉన్నా అది తాత్కాలిక పరిష్కారం మాత్రమే అని ఇప్పుడు స్పష్టమవుతోంది.



వర్షానికి బురదమయంగా మారిన బీటీ రోడ్డు

తప్పిన తిప్పలు..

ములకలపల్లి: మారుమూల గ్రామాల ప్రజలకు లోలెవల్ చప్టాల బాధలు తొలగిపోనున్నాయి, వానొస్తే చాలు వరద ఉధృతికి ప్రయాణాలు నిలుపుకొనే పరిస్థితికి ఇకపై చెల్లు చీటి పడనుంది. సంజీవ్‌పల్లి శివారులో నూతన వంతెన నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నేడు పాల్గొననున్నారు. పకీర్‌తండా సమీపంలోని సంజీవ్‌పల్లి శివారులో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో లోలెవల్ చప్టాపై శాశ్వత వంతెన నిర్మించున్నారు. ఈమేరకు రూ 1.5 కోట్లు మంజూరుకాగా.. బ్రిడ్జి నిర్మాణానికి నేడు మంత్రి పొంగులేటితోపాటు పలువురు భాగస్వామ్యులు కానున్నారు. ఈ వంతెనను నిర్మిస్తే వీకే.రామవరం, కొత్తూరుతోపాటు బంద్రుగొండ మీదుగా బైటికి వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బందులే లేకుండా ముందుకు సాగొచ్చు.

సిద్ధమవుతున్న నర్సరీలు



భద్రాచలం నర్సరీలో కవర్లలో మట్టిని నింపుతున్న కూలీలు

భద్రాచలంఅర్బన్: ఊరూవాడా మొక్కలు నాటేందుకు ప్రభుత్వం వడివడిగా అడుగులేస్తుంది. దీనిలో భాగంగానే భద్రాచలంలో ఉన్న నర్సరీ ద్వారా మొక్కలను పెంచేందుకు అధికారగణం నిమగ్నమైంది. 'వనమహోత్సవం'పేరిట మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రణాళికలు రచిస్తోంది. పరిసరాలు పచ్చదనంతో పరిఢవిల్లాలనే ఉద్దేశంతో గ్రామాల్లోని ప్రధాన వీధులు, చౌరస్తాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనుంది. అందుకు వర్షాకాలం అనువైనదిగా ఎంచుకున్నారు. వర్షాలు పడిన వెంటనే ఆయా ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభిస్తారు. ఈ మేరకు నవంబర్, డిసెంబర్ నెలల నుంచి భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీలో మొక్కలు పెంచుతున్నారు. ఇందుకుగాను పూర్తి ఖర్చులు ప్రభుత్వం ఉపాధిహామీపథకం ద్వారా అందిస్తుందని సంబంధిత అధికారులు తెలిపారు. భద్రాచలం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వచ్చే ఏడాది వనమహోత్సవం పేరిట లక్ష మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి అందుకుగాను ఈఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నారు.

పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ తనిఖీ

మణుగూరురూరల్: మండలంలోని మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ భాస్కర్ నాయక్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలను, ల్యాబ్, మెడికల్ స్టాక్ రూమ్‌లను, గదులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు, గర్భిణీలకు అందిస్తున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ప్రధానంగా పీహెచ్‌సీ పరిధిలో ప్రతీ గర్భిణి వివరాలను రికార్డుల్లో నమోదు చేసుకుని వారు ప్రతీనెల వైద్యపరీక్షలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలని వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలకు, ఆశావర్కర్లకు సూచించారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రాం సూచించిన పనులను వంద శాతం పూర్తి చేయాలని, సికిల్‌సెల్ స్క్రీనింగ్, కార్డ్స్ పంపిణీని కూడా త్వరగా పూర్తి చేయాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శిశు ఆరోగ్య ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బాలాజీనాయక్, డీపీఎంఓ డాక్టర్ శ్రీను, మండల వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిశాంత్‌రావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌ఓ భాస్కర్ నాయక్

మనుస్మృతి ప్రతుల దహనం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజా సంఘాలు స్వయం గౌరవ ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో మనుస్మృతి దహన్ దిన్ సందర్భంగా మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. కార్యక్రమానికి అలవాల రాజా అధ్యక్షత వహించగా.. డాక్టర్ భాను ప్రసాద్ మాట్లాడారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రారంభించిన అహింస ఉద్యమంలో డిసెంబర్ 25 భారతదేశంలో ఒక చరిత్రాత్మక సంఘటన అని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ముద్ద పిచ్చయ్య, బీఎస్పీ నాయకులు ఏవీ రావు, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షుడు మేకల లత తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలో అంబేడ్కర్‌యూత్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను బుధవారం దహనం చేశారు. అంబేడ్కర్ కోరుకున్న సమాజం ఆవిష్కృతం కావడం లేదని వారు అభిప్రాయపడ్డారు. కులవివక్ష, అంటరానితనం, పరువు హత్యలు ఇంకా ఈ సమాజంలో వేళ్లూనుకున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యూత్ నాయకులు రాయి రాజా, మంగయ్య, దాసు, వంశీకృష్ణ, బడుగు కృష్ణవేణి, సురేష్, అఖిల్, వంశీ, విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



భద్రాచలంఅర్బన్: మనుస్మృతి ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

పోరాడి హక్కులు సాధించుకుందాం

కరకగూడెం: ఆదివాసీలందరం ఐక్యంగా పోరాడి రాజ్యాంగబద్ధ హక్కులను సాధించుకుందామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

ఈ మేరకు ఆయన బుధవారం మండల పరిధిలోని రాళ్లవాగు పెద్దమ్మ తల్లి సన్నిధిలో ఆదివాసీ నాయకులతో సమావేశమై సంఘం మణుగూరు డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈసం సూర్య బాబు, ప్రధాన కార్యదర్శిగా తుర్రం రవి కుమార్, ఉపాధ్యక్షులుగా ఇర్ప నాగరాజు, సోలం వెంకటరమణ, కోశాధికారిగా పడిగ అశోక్, కార్యదర్శులుగా సోలం రమేష్, పోలేబోయిన రాజు, కమిటీ సభ్యులుగా కొమరం శ్రీను, ఇర్ప రామకృష్ణ, గొగ్గల బాలు, బోడిక నరేష్,వాగబోయిన శివ, తాటి సూర్య తేజలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం జిల్లా నాయకులు వాగబోయిన చంద్రయ్య దొర, సోలం రామారావు, రామకృష్ణ జేఏసీ కరకగూడెం మండల అధ్యక్షుడు పోలేబోయిన వెంకటనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరవధిక సమ్మె



ఐటీడీఏ ఎదుట వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు

భద్రాచలంఅర్బన్: గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల ఉమ్మడి ఖమ్మం జిల్లా 280 మంది ఆధ్వరంలో బుధవారం ఐటీడీఏ భద్రాచలం ఎదురుగా నిరవధిక సమ్మెలో భాగంగా 6వ రోజు విజయవంతంగా నిరసన తెలిపారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సక్రం, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి కుమార్, ఆధ్వర్యంలో 'వంటవార్పు'కార్యక్రమాన్ని ఐటీడీఏ ఎదురుగా నిర్వహించారు. ఈ క్రమంలో బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నిరవధిక సమ్మెలో క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ నిరవధిక సమ్మెకు మద్దతుగా టీడబ్ల్యూటీయూ రాష్ట్ర కార్యదర్శి మోహన్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్, ఐటీడీఏ ఇన్చార్జి రాజేష్, మహిళా అధ్యక్షులు, పాంచాలి కమల, సుజాత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి

బూర్గంపాడు: భారత మాజీ ప్రధాని అటల్ బిహరీ వాజ్‌పాయ్ శత జయంతిని బుధవారం సారపాకలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ అభ్యున్నతిలో వాజ్‌పాయ్ సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, కేసగాని శ్రీనివాస్‌గౌడ్,చుక్కపల్లి బాలాజీ, బిజ్జం వెంకటరెడ్డి, కొడెబోయిన రవిపటేల్ పాల్గొన్నారు.

అశ్వాపురం: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతిని మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మొండికుంటలో వాజుపేయి చిత్రపటానికి ఐకార్ మెంబర్, బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీతరాంపురం గ్రామంలోని మానవీయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు కల్లూరి రామారావు, నాయకులు తాటిపాముల అయిలయ్య, కొల్లు లింగారెడ్డి, సోమ కృష్ణకుమారి, గోసుల రాములు, జంగిలి వెంకటేశ్వర్లు, మాదిరెడ్డి వెంకటరెడ్డి, పోతోజు మురళి పాల్గొన్నారు.

ములకలపల్లి: అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ ఆవాస విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు శంకర్ పాల్గొన్నాయి. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి, అంజలి ఘటించారు. పూనెం నవీన్, పద్దం బుజ్జి, పాలకుర్తి ప్రసాద్, కోటోజు రాంబాబు, పాయం నర్సింహారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి వేడుకలు బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భోగి కృష్ణ, నల్లమోతు రఘుపతిరావు, గుగులోత్ మోహన్‌నాయక్, మరకాల రవీంద్రరెడ్డి, కుక్కడపు రామారావు, శ్రీనివాస్, రాంపండు, విజయ్‌భాస్కర్, జంగా సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమ్మ అనాథశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మద్దాల దేవి, అరవింద్, తాళం మణికంత, పుష్కర కుమార్, అప్పారావు, కల్యాణ్, ఆంజనేయులు పాల్గొన్నారు.



అశ్వారావుపేటరూరల్: వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



అశ్వాపురం: వృద్ధాశ్రమంలో పాలు, పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు